# బ్రహ్మమేదో తెలుపరయా

బ్రహ్మమేదో తెలుపరయా
బ్రహ్మజ్ఞులారా
భ్రాంతిలేకా జీవునికీ
ఖర్మరహితమయిన మోక్ష
గతిని పోయేటందు కిప్పుడు ॥బ్రహ్మ॥

యజ్ఞక్రతువులంట
యోగ యోగములు సమముగచేసి
భావము మీరెరిగినందుకు ॥బ్రహ్మ॥

రేపుమాపు సంధ్యావార్చి
రేచించీ ఓంకారమందూ
ఆహుతి మరగినందుకు ॥బ్రహ్మ॥

ప్రొద్దెరిగి పొద్దున్న
లేచి పొద్దు చెప్పి
పంచాంగము న్యాయము
మీరెరిగినందుకు ||బ్రహ్మ||